10 ANNIVERSARY Celebration
www.tmedia.net.in
మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 127
పేజీలు : 4
గురువారం 27.11.2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్ కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత, కొత్త వారికి అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
టీ-మీడియా
సామాజికం... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in


## ఎన్నికల నిర్వహణకు
# పకడ్బందీ ఏర్పాట్లు





- రాష్ట్ర కమీషనర్ రాణి కుముదిని
- ప్రవర్తనా నియమావళి కట్టుదిట్టంగా అమలు
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



**టి మీడియా ,నవంబర్ 26, హైదరాబాద్ బ్యూరో:**
పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూలి రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలకు సాధారణ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమీషన్ షెడ్యూల్ విడుదల చేసిందని తెలిపారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి గ్రామానికి అప్ డేట్ చేసిన రిజర్వేషన్లు, ఏ విడత పోలింగ్ ఉంటుంది, పోలింగ్ కేంద్రాల జియో లోకేషన్ వివరాలు వెంటనే టి-పోల్ వెబ్ సైట్, యాప్ లో నమోదు చేయాలని అన్నారు. టి-పోల్ వెబ్ సైట్, ఎన్నికల సందర్భంగా వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లాలో నోడల్ అధికారిని నియమించి ఫిర్యాదులను పరిష్కరించాలని అన్నారు.రెండు కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాల్లో ఉన్న భవనం దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, వెబ్ క్యాస్టింగ్ జరిగే పోలింగ్ కేంద్రాల వివరాలు పంపాలని, పోలింగ్ కేంద్రాలలో మంచి వెలుతురు, ఫర్నిచర్, పవర్ సరఫరా వంటి ఏర్పాట్లు చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 27న ఉదయం 10.30 గంటల వరకు విడుదల చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు పంచాయతీ పరిధిలోని ఓటరు జాబితా వివరాలను ప్రచురించాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాలను జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రింటర్లకు అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార కరపత్రాల ముద్రణ చేయవద్దని ఆదేశాలు జారీ చేయాలని, ఎన్నికల ప్రచారం సంబంధించి అభ్యర్థుల వ్యయ వివరాలను నమోదు చేసేందుకు ధరలను ఖరారు చేయాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ లకు ఎన్నికల కమీషనర్ సూచించారు. ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, ఒక ఏ.ఈ.ఓ. (సహాయ వ్యయ వివరాల నమోదు అధికారి), ప్రతి జిల్లాకు ఒక స్టాటిక్ సర్వేలెన్స్ బృందం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎం.సి.ఎం.సి. కమిటి, జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో వినియోగించే ఎలక్ట్రానిక్ వీడియోలకు ముందుగా ఎం.సి.ఎం.సి. అనుమతి ఉండాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే సందర్భంలో రైతులు పంట డబ్బులు తీసుకుని వెళ్లే సమయంలో తప్పనిసరిగా రశీదు పెట్టుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థకు
# మూలం రాజ్యాంగం
### రాష్ట్రపతి ముర్ము



**టీ మీడియా, నవంబర్, 26, ఢిల్లీ బ్యూరో :**
భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం రాజ్యాంగమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. బుధవారం దిల్లీ సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్ వేదికగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేతృత్వంలో 75వ భారత రాజ్యాంగ దినోత్సవ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి సీపీ రాధాక్రిష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ విపక్ష నేత మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి కీలక ప్రసంగం చేశారు. కార్యక్రమానికి హాజరైన వారితో భారత రాజ్యాంగ ప్రవేశికను చదివించారు. తెలుగు, ఒడియా, అస్సామీస్, కశ్మీరీ, బోడో, పంజాబీ, నేపాలీ, మరాఠీ, మళయాలం భాషల్లో ప్రచురించిన భారత రాజ్యాంగ గ్రంథం డిజిటల్ వర్షన్‌లను ఈ సందర్భంగా రాష్ట్రపతి విడుదల చేశారు. భారత్ కే సంవిధాన్ మే కళా ఔర్ కాలిగ్రఫీ శీర్షికతో ఒక స్మారక బుక్‌లెట్‌ను రిలీజ్ చేశారు.

#### రాజ్యాంగంలో సామాజిక న్యాయానికి పెద్దపీట
ప్రజల స్వాభిమానాన్ని కాపాడే ఎన్నో హక్కులను దేశ ప్రజలకు రాజ్యాంగం ఇచ్చిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. రాజ్యాంగం మనకు గొప్ప కర్తవ్య బోధ చేస్తోందని పేర్కొన్నారు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లడంలో రాజ్యాంగమే మార్గదర్శి అని ఆమె స్పష్టం చేశారు. శాసనాల్లో ఎన్ని మార్పులు చేసినా రాజ్యాంగానికి లోబడి ఉన్నామన్నారు. రాజ్యాంగంలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారని, అందులో భాగంగానే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను తీసుకొచ్చినట్లు రాష్ట్రపతి చెప్పారు. భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా ఎదగనుందని, ఆర్థిక ఏకీకరణలో భాగంగా జీఎస్టీ వ్యవస్థను తీసుకొచ్చామన్నారు.

#### జాతీయతావాదం దిశగా పౌరులను నడిపే గొప్ప గ్రంథం
వలసవాద మనస్తత్వాన్ని త్యజించి, జాతీయతావాద ఆలోచనా వైఖరి దిశగా పౌరులను నడిపే గొప్ప గ్రంథం రాజ్యాంగం అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. మహిళలు, యువత, ఎస్సీలు, ఎస్టీలు, రైతులు, మధ్యతరగతి, కొత్తగా మధ్యతరగతిలో చేరుతున్న వారు భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తున్నారని రాష్ట్రపతి తెలిపారు. ఇటీవలి కాలంలో 25 కోట్ల మంది భారతీయులను దారిద్ర్య రేఖ నుంచి బయటికి తీసుకురావడం అనేది భారతదేశ గొప్ప విజయమని ఆమె కొనియాడారు.

#### ఇదే రోజున, ఇదే భవనంలో రాజ్యాంగాన్ని ఆమోదించారు
“1949 సంవత్సరంలో సరిగ్గా ఇదే రోజున (నవంబరు 26), ఇదే భవనం(రాజ్యాంగ సభ సెంట్రల్ హాల్) వేదికగా భారత ప్రజలు రాజ్యాంగాన్ని ఆమోదించారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక, కొంతకాలం పాటు తాత్కాలిక పార్లమెంటుగానూ రాజ్యాంగ సభ సేవలు అందించింది. భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా బాబా సాహెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ వ్యవహరించారు. ఆయనే మన రాజ్యాంగ ప్రధాన రూపకర్త. ఈ గొప్ప చారిత్రక సందర్భం వేళ మీ అందరి నడుమ ఉన్నందుకు నేను సంతోషిస్తున్నాను. దేశ ప్రజల వ్యక్తిగత, ప్రజాస్వామిక హక్కులకు సదా రక్షణ లభించాలని భారత రాజ్యాంగ రూపకర్తలు కోరుకున్నారు” అని రాష్ట్రపతి ముర్ము చెప్పారు.

#### భారత్ ఎప్పటికీ ఒక్కటే అని రాజ్యాంగం నిరూపించింది : ఉప రాష్ట్రపతి సీపీ రాధాక్రిష్ణన్
“ప్రవేశిక భారత రాజ్యాంగానికి ఆత్మ లాంటిది. భారత్ ఒక్కటే, సదా అది ఒక్కటిగానే ఉంటుందని రాజ్యాంగ ప్రవేశిక నిరూపించింది. వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించే దిశగా భారత పౌరులంతా కలిసి పనిచేయాలి. ప్రజా ప్రతినిధులంతా ప్రజల సముచిత కోరికలు, డిమాండ్లను సాధించేందుకు కృషి చేయాలి. ఆ దిశగానే వారు అసెంబ్లీలు, పార్లమెంటులలో చర్చలు జరపాలి. ప్రజల భాగస్వామ్యం లేనిదే ఏ దేశమూ గొప్పదిగా ఎదగలేదు. మనమంతా మన పాత్రలను, బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించాల్సి ఉంటుంది. ఈ ప్రత్యేకమైన రోజున నేను మన రాజ్యాంగానికి ప్రణామాన్ని సమర్పిస్తున్నాను. రాజ్యాంగం బోధించిన విలువలకు కట్టుబడి నడుచుకుంటామని మనమంతా ప్రతిన బూనుదాం. సులభతరమైన జీఎస్‌టీ వ్యవస్థ వల్ల వన్ నేషన్ వన్ ట్యాక్స్ విధానం అందుబాటులోకి వచ్చింది. దీనివల్ల వ్యాపారాలు చేయడం ఈజీగా మారింది. ప్రజల అభ్యున్నతికి మార్గం సుగమం అయింది. సామాజిక న్యాయం, బలహీనవర్గాల ఆర్థిక సాధికారతకు రాజ్యాంగం ప్రాధాన్యత ఇచ్చింద” అని సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్‌లో ఉప రాష్ట్రపతి సీపీ రాధాక్రిష్ణన్ ప్రసంగించారు.

#### రాజ్యాంగాన్ని అనుసరిస్తే 2047కల్లా వికసిత్ భారత్ : లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా
“రాజ్యాంగాన్ని, దాని సందేశాన్ని దేశ ప్రజలంతా అనుసరిస్తే 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారుతుంది. ఇందుకోసం వికసిత భారత్ అనేది మనందరి ఏకైక లక్ష్యంగా మారాలి. రాజ్యాంగ లక్ష్యాలు, విలువలను మనం పాటిస్తేనే, వాటికి అనుగుణంగా నడుచుకుంటేనే వికసిత భారత్‌ను సాధించగలం. అభివృద్ధి, న్యాయం, ఐక్యత, స్నేహభావం, మానవత్వం అనే అంశాల సమాహారంగా ఉండే వికసిత భారత్‌ను సాకారం చేద్దాం. ఈ పవిత్రమైన సంవిధాన్ సదన్‌లోనే భారత రాజ్యాంగ రచన జరిగింది. ఇందులోనే మన రాజ్యాంగానికి 1949 నవంబరు 26న ఆమోదముద్ర లభించింది. దేశ ప్రజల ఆశయాలు ప్రతిబింబించేలా రాజ్యాంగాన్ని రచించారు” అని సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్‌లో లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ప్రసంగించారు.

## సిద్ధరామయ్య - ఆర్ శివకుమార్
# డిసెంబర్ 1 నాటికి తేలనున్న పంచాయితీ

**టి మీడియా ,నవంబర్ 26, బెంగుళూరు :**



కర్ణాటకలో కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చి రెండున్నరేండ్లు పూర్తయిన వేళ పార్టీలో సంక్షోభం మరింత ముదిరింది. సీఎం కుర్చీ కోసం కుమ్ములాటలు తీవ్రమయ్యాయి. అధికార మార్పిడిపై ఉధృతంగా ఊహాగానాలు సాగుతున్న నేపథ్యంలో నాయకత్వ మార్పు చుట్టూ జరుగుతున్న ప్రచారానికి కాంగ్రెస్ అధిష్ఠానం ముగింపు పలికేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. డిసెంబర్ 1న పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభానికి ముందే కర్ణాటకలో రాజకీయ పరిస్థితులపై కాంగ్రెస్ హైకమాండ్ ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది.సీఎం మార్పు అంశం నేపథ్యంలో కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే.. రాహుల్ గాంధీతో చర్చలు జరపనున్నట్లు తెలిసింది. ఇవాళ లేదా రేపు వీరిద్దరి మధ్య కీలక చర్చలు జరిగే అవకాశం ఉందని ఈ పరిణామాలతో సంబంధం ఉన్న వ్యక్తులను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. ఈ చర్చ తర్వాత సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్.. వీరిద్దరినీ నవంబర్ 28 లేదా 29న ఢిల్లీకి పిలిపించే అవకాశం ఉందని సమాచారం. మరోవైపు సీఎం మార్పుపై సిద్ధరామయ్య, డీకే చేసిన ప్రకటనలపై ఖర్గే తీవ్ర ఆందోళన వ్యక్తం చేసినట్లుగా సదరు వర్గాలు తెలిపాయి. దీంతో ఈ వ్యవహారాన్ని తొందరగా ముగించాలని హైకమాండ్ భావిస్తున్నట్లు పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభానికి ముందే దీనిపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

#### ఢిల్లీకి ఎమ్మెల్యేలు క్యూ
ముఖ్యమంత్రి పీఠం కోసం సిద్ధరామయ్య , డీకే శివకుమార్ మధ్య పోరు కొనసాగుతుండగా ఉప ముఖ్యమంత్రికి పదోన్నతి కల్పించాలని కోరేందుకు ఆయన మద్దతుదారులు ఢిల్లీకి క్యూ కడుతున్నారు. కాగా పార్టీ అధిష్టానం నిర్ణయిస్తే ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతానని సిద్ధరామయ్య సోమవారం వెల్లడించారు. ఇప్పటికే ఢిల్లీలో మకాం వేసిన కొందరు ఎమ్మెల్యేలకు అదనంగా డీకే శిబిరానికి చెందిన మరో ఆరుగురు ఎమ్మెల్యేలు సోమవారం ఢిల్లీ చేరుకోగా మరికొందరు కూడా హస్తిన బాట పట్టనున్నట్లు తెలుస్తోంది. కాగా నాయకత్వ మార్పుపై పార్టీ అధిష్ఠానం తుది నిర్ణయం తీసుకుంటుందని, దాన్ని తనతోపాటు డిప్యూటీ సీఎం కూడా అంగీకరించక తప్పదని సిద్ధరామయ్య విలేకరులకు చెప్పారు. పార్టీ అధిష్ఠానం నిర్ణయానికి మేము కట్టుబడి ఉంటాం.

#### రేసులోకి హెూం మంత్రి
నవంబర్ 20వ తేదీతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లు పూర్తి కావడంతో ముఖ్యమంత్రి మార్పు జరగవచ్చుని జోరుగా ఊహాగానాలు సాగుతున్నాయి. మరోవైపు తాను కూడా ముఖ్యమంత్రి రేసులో ఉన్నానంటూ మాజీ కేపీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర హెూం మంత్రి జీ పరమేశ్వర ప్రకటించడం కలకలం రేపుతోంది.

#### సీఎం మాటలు వేదవాక్యం: డీకే
ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాటలు తనకు వేద వాక్యం లాంటివని శివకుమార్ సోమవారం వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు గురించి జోరుగా ఊహాగానాలు సాగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయిస్తే తాను ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతానని, అధిష్టానం తీసుకునే ఏ నిర్ణయానికైనా తాను, డీకే శివకుమార్ కట్టుబడి ఉండాల్సి ఉంటుందని సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలపై విలేకరులు ప్రశ్నించినపుడు తాను కూడా ముఖ్యమంత్రి ప్రకటనతో ఏకీభవిస్తున్నానని డీకే చెప్పారు.

## తుపాన్‌గా మారిన
# తీవ్ర వాయుగుండం
### సెన్యార్‌గా నామకరణం

**టి మీడియా ,నవంబర్ 26, విశాఖపట్నం:**



మలేషియా పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండం తుఫాన్‌గా మారింది. బుధవారం ఉదయం తుపాన్‌గా మారిన ఈ తీవ్ర వాయుగుండం మలక్కా జలసంధి ప్రాంతంలో కదులుతున్నదని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఈ తుపాన్‌కు సెన్యార్‌గా నామకరణం చేసినట్లు పేర్కొంది. ఈ తుఫానుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ) ‘సెన్యార్’ అని పేరు పెట్టినట్టు వెల్లడించింది.కాగా ఈ తుపాన్ 24 గంటల తర్వాత క్రమంగా బలహీన పడే అవకాశం ఉందని అంచనా వేసింది. పశ్చిమ దిశగా కదులుతున్న తుపాన్ ఇవాళ మధ్యాహ్నానికి ఇండోనేషియా తీరం వైపు వెళ్లనుంది. ఈ తుపాన్ భారత్‌పై ప్రభావం చూపే అవకాశం లేదని నిపుణులు అంచనా వేస్తున్నారు. మరోవైపు నైరుతి బంగాళాఖాతంలో దక్షిణ శ్రీలంక, హిందూ మహాసముద్రం మీదుగా అల్పపీడనం కొనసాగుతుందని పేర్కొంది. రాబోయే 12 గంటల్లో ఉత్తర - వాయవ్య దిశగా కదులుతూ తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉంది. ఆ తదుపరి 24 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వివరించింది.దీని ప్రభావంతో ఈ నెల 29 నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. కోస్తాంధ్ర, రాయలసీమలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ప్రకాశం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. శ్రీసత్యసాయి, నంద్యాల, బాపట్ల, పల్నాడు, గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనావేసింది. మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

### బీసీలు అధికంగా ఉన్న చోట ఎస్సీ, ఎస్టీలకు
మిగతా 3లో..

# అర్హత లేని వారితో మెడికల్ షాపులు

- నిబంధనలను అతిక్రమిస్తూ వ్యాపారాలు

**టి మీడియా ,నవంబర్ 26, హైదరాబాద్ బ్యూరో :**
దేశవ్యాప్తంగా ఓ వైపు నకిలీ, నాసిరకం మందుల బెడద వెంటాడుతూ ఉంది. ఊరూ పేరూ లేని కొన్ని చిన్న కంపెనీలు నుంచి పెద్ద సంస్థలు ఇలాంటి మందులను మార్కెట్లో కుమ్మరిస్తున్నాయి. అధిక లాభాలకు ఆశపడి పంపిణీదార్లు ఈ మందులను పేషెంట్లకు విక్రయిస్తున్నారు. దీనివల్ల జబ్బులు తగ్గకపోగా లేనిపోని కొత్త సమస్యలు వచ్చి రోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే మరోవైపు ఔషధ దుకాణదారులు నిబంధనలు అతిక్రమించి ఇష్టారాజ్యంగా మందులు విక్రయిస్తున్నారు.

**ఫార్మాసిస్టులు లేకుండానే విక్రయాలు**
ఔషధ దుకాణదారులపై నమ్మకంతో రోగులు మందులు కొనుగోలు చేస్తూ వారు ఇచ్చిన మాత్రలు వేసుకుంటున్నారు. అయితే ఔషధాలు విక్రయించడంలో ప్రభుత్వం పలు నిబంధనలు రూపొందించింది. నిర్వాహకులు వాటిని ఖాతరు చేయడం లేదు. మందుల్లో కొన్ని సాధారణమైనవి, మరికొన్ని తీవ్ర ప్రభావం చూపేవి ఉంటాయి. అలాంటి వాటిని గుర్తింపు పొందిన వైద్యులు మాత్రమే ప్రిస్కిప్షన్?లో రాయాలి. వారు రాస్తేనే మందులు షాపు వారు విక్రయించాలి అనే నిబంధన ఉంది. అది కూడా ఫార్మాసిస్ట్ సమక్షంలోనే ఇవ్వాలి. చాలా దుకాణాల్లో ఫార్మాసిస్టులు అందుబాటులో ఉండటం లేదు.



**అర్హతలేని వారితో మెడికల్ షాపులు నడుపుతూ**
గ్రామీణ ప్రాంతాల్లో చిన్నా చితకా వైద్య సేవలు చేసేవారు చీటీలపై మందులు రాసి ఇచ్చినా దుకాణదారులు సరఫరా చేస్తూనే ఉన్నారు. యాంటీబయాటిక్ క్రయవిక్రయాలకు సంబంధించిన హెచ్? -1 రిజిస్టర్లు చాలా వరకు నిర్వహించడం లేదని సమాచారం. కొందరు ఫార్మసిస్టుల సర్టిఫికెట్లు అద్దెకు తీసుకుని, అర్హతలేని వారిని దుకాణాల్లో పెట్టుకొని మందులు అమ్ముతున్నారన్నది బహిరంగ రహస్యమే.

**8 దుకాణాలు గుర్తించాం**
ఈ విషయమై వనపర్తి డ్రగ్ ఇన్?స్పెక్టర్ రష్మిని మాట్లాడుతూ “ఈ నెలలో లైసెన్సులు లేని 8 దుకాణాలను గుర్తించి వారికి నోటీసులు జారీ చేశాం” అని తెలిపారు. కాలం చెల్లిన మందులు విక్రయించినా, ఫార్మాసిస్టులు అందుబాటులో లేకున్నా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**వెలుగు చూసిన ఘటనలు**
వనపర్తి జిల్లాలో లైసెన్సు కలిగిన ఔషధ దుకాణాలు 280 ఉన్నాయి. ఎటువంటి అనుమతులు లేకుండానే కొనసాగే దుకాణాలు సుమారు 200 వరకు ఉన్నట్లు సమాచారం.ఈ సంవత్సరం జులై నెలలో పెబ్బేరు పట్టణంలోని ఓ ఔషధ దుకాణదారుడు కాలం చెల్లిన మందులను విక్రయించాడు. కాగా సదరు వ్యక్తి రెండు రోజుల తర్వాత ఆ మాత్రలపై ఉన్న తేదీని చూసి ఆశ్చర్యపోయాడు. విషయం బయటికి వెళ్లకుండా అధికారులు సదరు ఔషధ దుకాణంపై దాడి చేశారు. తనిఖీలో కాలం చెల్లిన మందులు లభించాయి.ఇటీవల వనపర్తి జిల్లా కేంద్రంలో అర్హతలేని వ్యక్తి ఓ క్లినిక్?ను నిర్వహిస్తున్నాడు. సంతానం సమస్యలున్నవారికి సంతానం కలిగిస్తానంటూ మందులు ఇస్తున్నాడు. అయితే ఇతడు ఇచ్చిన మాత్రలు వేసుకున్న ఓ గర్భిణికి గర్భస్రావం అయింది. దీంతో వైద్యశాఖ అధికారులు క్లినిక్?ను సీజ్? చేశారు. చీటీపై మందులు రాసిన వ్యక్తిపై, ఔషధాలు ఇచ్చిన దుకాణంపై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

**నాసిరకం మందుల సమస్య**
ఇటీవల నకిలీ, నాసిరకం మందులను అదుపు చేసేందుకు రాష్ట్రాల్లోని ఔషధ నియంత్రణ వర్గాలకు పెద్ద సవాలుగా మారింది. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ సారథ్యంలోని జాతీయ ఔషధాల నాణ్యత, నియంత్రణ సంస్థ (సీడీఎస్?సీఓ) ఇటీవల జారీ చేసిన నోటిఫికేషన్ నకిలీ, నాసిరకం మందుల సమస్య తీవ్రతను స్పష్టం చేస్తోంది. దేశవ్యాప్తంగా ఉన్న పలు రాష్ట్రాల ఔషధ నియంత్రణ సంస్థల ల్యాబ్?లతో పాటు, సీడీఎస్?సీఏ ప్రయోగశాలల్లో నిర్వహించిన పరీక్షల్లో కొన్నిఫేక్ మందులు, మరిన్ని నాసిరకం ఔషధాల బండారం బయటపడింది.

# రామగుండంలో కొత్తగా థర్మల్ ప్లాంట్

- నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

**టి మీడియా ,నవంబర్ 26, హైదరాబాద్ బ్యూరో :**

రానున్న రోజుల్లో విద్యుత్? కొరతను అరికట్టటానికి రామగుండంలో నూతనంగా 800 మెగావాట్ల థర్మల్? ప్లాంట్? నిర్మాణానికి రాష్ట్రం శ్రీకారం చుట్టింది. అంతేకాకుండా హరిత ఇంధనాన్ని ప్రైవేటు కంపెనీల నుంచి కొనాలని ప్రభుత్వం భావిస్తోంది. థర్మల్ ప్లాంట్ల నిర్మాణానికి ఎన్టీపీసీకి, జెన్‌కోకు వంటి సంస్థలకు అవకాశం కల్పిస్తున్నారు. ఈ రెండు కంపెనీలలో ఏది తక్కువ ఖర్చుతో ప్లాంటు తయారు చేసి, తక్కువ రేటుకు కరెంటు ఇస్తామంటే దానికే అవకాశం ఇవ్వనున్నారు. మక్తల్, పాల్వంచలలోనూ ఎన్టీపీసీ, జెన్‌కో ఆధ్వర్యంలో విద్యుత్ ప్లాంట్ల నిర్మాణానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులకు మంత్రివర్గం సూచించింది. ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యేలు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, విజయ రమణారావులతో కలసి మంత్రి శ్రీధర్‌బాబు సచివాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మంత్రివర్గ నిర్ణయాలను వివరించారు.

**కొత్తగా మరొకటి**

రాష్ట్రంలో ఇప్పటికే రెండు విద్యుత్ పంపిణీ సంస్థలున్నాయి. కొత్తగా మూడోది ఏర్పాటు చేయనున్నారు. దీంతో వ్యవసాయ బోర్లు, బోర్లు, ఎత్తిపోతలు, మిషన్ భగీరథ, రక్షిత మంచినీటి పథకాలు, హైదరాబాద్ మెట్రో, నీటి సరఫరా, మురుగునీటి వ్యవస్థ నిర్వహణకు సంబంధించిన కరెంటు కనెక్షన్లన్నీ కొత్త డిస్కంలోకి వస్తాయి. రాష్ట్రంలో రోజురోజుకీ పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, రాబోయే పదేళ్లకు ఎంత కరెంటు అవసరం, ఉత్పత్తి అంచనాలపై



మంత్రివర్గం చర్చలు జరిపింది. అధికారులు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను పరిశీలించింది. సౌర, పవన, జలవిద్యుత్ వంటివి పునరుద్ధరించగలిగే ఇంధన ఉత్పత్తి, వినియోగాన్నిపెంచేందుకు కేంద్ర ప్రభుత్వం జారిచేసిన సూచనాల ప్రకారం చర్యలు తీసుకోవాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

**భూమిని, నీటిని అందిస్తున్న ప్రభుత్వం**

రాష్ట్రంలో పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను నెలకొల్పేందుకు ముందుకు వచ్చే కంపెనీలు, పెట్టుబడిదారులను అనుమతించాలని నిర్ణయించింది. ఇప్పటికే డిస్కంల వద్ద ఉన్న ప్రతిపాదనలు, ఒప్పందాలను కూడా మరోసారి పరిశీలన చేస్తారు. అవసరమైన భూమిని, నీటిని కొత్తగా 10 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్? విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం కంపెనీలకు కేటాయిస్తుంది. ఇక్కడ ఉత్పత్తయ్యే విద్యుత్తును మన డిస్కంలకే అమ్మాలనే షరతులను పెట్టి మరీ ప్రభుత్వం అనుమతిని ఇస్తుంది.

**క్లీన్? అండ్ గ్రీన్? ఎనర్జీ పాలసీ**

రాష్ట్రంలో భవిష్యత్తులో రాబోయే ఇండస్ట్రీస్, పెట్టుబడులను ఆకర్షించటానికి క్లీన్ అండ్ గ్రీన్? విషయంలో మరొక ముఖ్య నిర్ణయం తీసుకుంది. ఈ పరిశ్రమలు వాటికవే విద్యుత్?ను సొంతంగా (క్యాప్టివ్) ను ఉత్పత్తి చేసే అవకాశాన్ని కల్పిస్తుంది. క్యాప్టివ్? పవర్? ఉత్పత్తికి దరఖాస్తు చేసుకునేవారికి అవకాశాలను ఇస్తుంది. ఉత్పత్తి పై ఎలాంటి పరిమితులు లేవు. పాత పరిశ్రమలకు ఇప్పుడున్న విధానంలోనే కరెంటు సరఫరా జరుగుతుంది.

**హైదరాబాద్? మూడు విభాలుగా**

తెలంగాణ అధికారులు బెంగళూరులో ఉన్న భూగర్భ విద్యుత్ లైన్ల వ్యవస్థను ఈ మధ్య కాలంలోనే అధ్యయనం చేశారు. హైదరాబాద్?లో విద్యుత్? లైన్లతో పాటు అన్ని రాకాల కేబుళ్లనూ భూగర్భంలోనే ఏర్పాటు చేస్తారు. ఇక్కడ బెంగళూరు విధానాన్ని అమలు చేస్తే భూగర్భ విద్యుత్? లైన్లకు సుమారుగా రూ.14,725 కోట్లు ఖర్చు అవుతుందని చెబుతున్నారు. విద్యత్? సర్కిళ్ల ఆధారంగా హైదరాబాద్?ని మూడు విభాగాలుగా విభజించాలని క్యాబినెట్? నిర్ణయించుకుంది. కరెంటు లైన్లు, టీ ఫైబర్, అన్ని రకాల నెట్?వర్క్?లకు సంబంధించిన కేబుళ్లు భూగర్భంలో ఉండేలా సంబంధించిన కంపెనీలతో ప్రణాళికలను తయారు చేయాలని ఆదేశించింది.

### జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో సీఎం హామీల అమలు

తెలంగాణ ప్రభుత్వం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్ద నల్లబెల్లి గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణానికి 20.28 ఎకరాల భూమిని కేటాయించింది. ములుగు జిల్లాలోని జగ్గన్నపేట గ్రామంలో పిల్లల కోసం స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయటం కోసం 40 ఎకరాల భూమిని రాష్ట్రం వెచ్చించింది. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ అమలులో ఈ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో కొత్తగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) ని ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 56 ఏటీసీలతో నూతనంగా మరో 6 ఐటీఐలలో ఏటీసీలను ఏర్పాటు చేయనున్నారని ఐటీ, పరిశ్రమ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.




## చిన్నచూపు చూస్తే సహించేది లేదు

- సీనియర్ లీడర్ల డిమాండ్

**టీ మీడియా, నవంబర్ 26, పెద్దపల్లి:**

పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణను ఏడు నియోజకవర్గాల ప్రజలు ఎన్నుకున్నారని, అలాంటి నాయకుని పట్ల అధికారులు వివక్ష చూపిస్తూ ప్రొటోకాల్? పాటించడం లేదని, అలాంటి ఆఫీసర్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి కాంగ్రెస్? పార్టీ సీనియర్? లీడర్లు డిమాండ్? చేశారు. పెద్దపల్లి పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. యువ నాయకుడు అయిన ఎంపీ గడ్డం వంశీకృష్ణను ప్రోత్సహించాల్సిన నాయకులు, అధికారులు ఎందుకు దూరం పెడుతున్నారని ప్రశ్నించారు. ఎంపీ వంశీకృష్ణ పార్లమెంట్ పరిధిలోని . ఇదే పరిస్థితి కొనసాగితే చీఫ్? సెక్రెటరీతో పాటు పార్లమెంటు సెక్రెటరీకి, ఎస్సీ కమీషన్? పిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో భూషనవేన రమేష్ గౌడ్, బొంకూరి కైలాసం, బాలసాని సతీశ్, కుక్క చంద్రమౌళి, అల్లం సతీశ్, పాఠకుల మహేష్, ఆరేపల్లి రాహుల్, పత్తి లక్మరెడ్డి, పర్స విజయ్, సాతురి రవి, పల్లె ప్రశాంత్, గడ్డం సతీశ్, పలకల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు అలర్ట్

- మీ వివరాలు చెక్ చేసుకోండి

**టి మీడియా ,నవంబర్ 26, హైదరాబాద్ బ్యూరో:**

: రాష్ట్రంలో ఫిబ్రవరి 25వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఇంటర్? వార్షిక పరీక్షల్లో విద్యార్థులకు ఈ సారి తమ వివరాల సవరణకు అవకాశం ఉండదు. పరీక్ష ఫీజు చెల్లించే సమయంలో విద్యార్థి పేరు, తండ్రి పేరు, గ్రూపు, మాధ్యమం, భాషా సబ్జెక్టులు తదితర వివరాల్లో తప్పులు దొర్లుతుంటాయి. పరీక్ష కేంద్రానికి వచ్చాక తన ఓఎంఆర్ పత్రంలో సెకండ్ లాంగ్వేజ్ తెలుగుకు బదులు హిందీ ఉందని, గ్రూపు మారిందని, తండ్రి పేరు తప్పుగా ముద్రితమైందని విద్యార్థులు చెబుతుంటారు. ఈ సారి అలా రాకుండా ఉండటానికి ప్రతి పరీక్ష కేంద్రానికి ఇంటర్ బోర్డు ఖాళీ ఓఎంఆర్ పత్రాలను పంపుతుంది. విద్యార్థులు వాటిల్లో అప్పటికప్పుడు మార్పులు చేసుకొని పరీక్షలు రాస్తారు. కానీ ఈ సారి ఇలాంటి అవకాశం ఇవ్వబోమంటూ మంగళవారం బోర్డు అధికారులు ఆన్‌లైన్ సమావేశంలో డీఐఈవోలకు, ప్రిన్సిపాళ్లకు స్పష్టత ఇచ్చారు. అంటే ప్రతి విద్యార్థి తన వివరాలను ముందే క్షుణ్ణంగా పరిశీలించుకోవాల్సిందే.

**నామినల్ రోల్స్ చూసుకోండి**

పరీక్షలకు ముందే ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు



నామినల్? రోల్స్? (ఎన్?ఆర్?)ను విద్యార్థులకు చూపి ఆ వివరాలను పరిశీలించుకునే అవకాశం ఇవ్వాలి. తల్లిదండ్రులను సైతం కళాశాలకు పిలిచి, వారితోనూ ఒకసారి పరిశీలింపజేసి, సంతకాలు తీసుకోవాలి. ఇంత కీలకమైన ఈ ప్రక్రియ చాలా చోట్ల సరిగా జరగడం లేదు. ఫలితంగా ప్రతి ఏడాది ఓఎంఆర్ పత్రాల్లో వందల మంది విద్యార్థుల వివరాల్లో పొరపాట్లు ఉంటున్నాయి. వాటిని దిద్దుకోవడానికి ఖాళీ ఓఎంఆర్ పత్రాలను ఇస్తుండటంతో పరీక్షల ఫలితాల ప్రక్రియ కొంత వరకు ఆలస్యమవుతోందని, పలు సమస్యలు ఏర్పడుతున్నాయని అధికారులు భావిస్తున్నారు. అందుకే ఈ విధానానికి చెక్ పెట్టాలని పట్టుదలగా ఉన్నారు.

**ఎస్ఎంఎస్‌లతో అప్రమత్తం**

ఇంటర్? బోర్డు రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న దాదాపు 10 లక్షల మంది విద్యార్థుల తల్లిదండ్రుల మొబైల్ ఫోన్లకు పరీక్షల ఫీజు, గడువు, ఎన్ఆర్ రోల్స్‌లో వివరాల పరిశీలన, ప్రాక్టికల్స్ షెడ్యూల్ వంటి ప్రతి ప్రక్రియపై సంక్షిప్త సందేశాలు పంపుతోంది. ఇప్పటికే పరీక్షల ఫీజు చెల్లించిన వారు తమ ఎన్ఆర్ వివరాల్లో పొరపాట్లను దిద్దుకునేందుకు ఈ నెల 30వ తేదీ వరకు అవకాశమిచ్చింది.

**గడువు ముగిసిన తర్వాతా మరో అవకాశం**

ఫీజు గడువు ముగిసిన తర్వాత మరోసారి అవకాశం ఇస్తామంది. ఈసారి ఎస్ఎంఎస్‌లు ఇవ్వడంతోనే రూ.100 ఆలస్య రుసుంతో గడువు ముగిసే నాటికి 92% మంది పరీక్షల ఫీజు చెల్లించారు. బుధవారం నుంచి రూ.500 ఆలస్య రుసుంతో ఫీజు చెల్లింపు మొదలుకానుంది. రూ. 2 వేల ఆలస్య రుసుంతో డిసెంబరు 15వ తేదీ వరకు చెల్లించవచ్చు.

**ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ప్రయోగ పరీక్షలు**

ఈ పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరగనున్నాయి. మరోవైపు ఇంటర్ సిలబస్?లో బోర్డు సమూల మార్పు చేర్పులు చేసింది. ఇంటర్మీడియట్? మొదటి ఏడాదిలోనూ ల్యాబ్స్?, ప్రాక్టికల్ పరీక్షల విధానాన్ని ప్రవేశపెట్టింది. దీని ప్రకారం ఇంటర్నల్స్‌కు 20 మార్కులు, ఎక్స్‌టర్నల్ పరీక్షలు 80 మార్కులకు ఉంటుంది. వాస్తవానికి ఇప్పటి వరకూ ఇంటర్ సెకండ్? ఇయర్? విద్యార్థులకే ప్రాక్టికల్ పరీక్షలు ఉండేవి కానీ తాజాగా మొదటి సంవత్సరం విద్యార్థులకు ఈ ప్రయోగ పరీక్షలను ప్రవేశపెడుతున్నారు.

## నకిలీ నందిని నెయ్యి రాకెట్

- కేసులో భార్యాభర్తలు అరెస్టు

**టి మీడియా ,నవంబర్ 26, బెంగుళూరు:**

బెంగుళూరులో నకిలీ నందిని నెయ్యిఅమ్మిన రాకెట్ గుట్టు తేలిన విషయం తెలిసిందే. ఆ కేసులో సూత్రధారులుగా భావిస్తున్న భార్యాభర్తను పోలీసులు అరెస్టు చేశారు. ఆ జంటను శివకుమార్, రమ్యగా గుర్తించారు. మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌ను ప్రారంభించిన ఆ దంపతులు.. నందిని బ్రాండ్ పేరుతో కల్తీ నెయ్యి అమ్మారు. నందిని బ్రాండ్.. కర్నాటక సహకార పాల ఉత్పత్తి సమాఖ్యకు చెందిన విషయం తెలిసిందే. సెంట్రల్ క్రైం బ్రాంచ్ పోలీసులు ఆ నకిలీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడ భారీ, హై టెక్ మెషీన్లను గుర్తించారు. నకిలీ నెయ్యి తయారు చేసేందుకు ఆ మెషీన్లు వాడినట్లు తెలుస్తోంది. చాలా అత్యాధునిక పరిశ్రమ పరికరాలతో కల్తీ నెయ్యి తయారు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నెయ్యి ఉత్పత్తి కోసం వాడిన అన్ని ఉత్పత్తులను అధికారులు సీజ్ చేశారు. ఈ రాకెట్‌లో నిమగ్నమైన నలుగురు వ్యక్తులను గతంలోనే అదుపులోకి తీసుకున్నారు. దక్షిణ భారత దేశంలో నందిని పాల ఉత్పత్తులకు మంచి ఆదరణ ఉన్నది. ఆ డిమాండ్‌ను



దృష్టిలో పెట్టుకుని కొందరు వ్యక్తులు నకిలీ ఉత్పత్తులను తయారు చేస్తున్నారు. సరఫరా చేస్తున్న విధానంలో అనుమానాలు రావడంతో ఇంటర్నల్ చెకింగ్ నిర్వహించారు. దీని ఆధారంగా క్రైం బ్రాంచ్ స్క్వాడ్‌తో పాటు కేఎంఎఫ్ విజిలెన్స్ వింగ్ రహస్య సమాచారం ద్వారా నకిలీ యూనిట్‌పై దాడి చేశారు. చామరాజపేటలో ఉన్న కృష్ణ ఎంటర్‌ప్రైజస్‌కు చెందిన గోడౌన్లు, షాపులు, వాహనాలను తనిఖీ చేయడంతో రాకెట్ గుట్టు బయటపడింది. స్వాధీనం చేసుకున్న కల్తీ నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందా లేదా అన్న కోణంలో విచారిస్తున్నారు.

## భారత రాజ్యాంగ దినోత్సవం

**టీ మీడియా, నవంబర్ 26, పెద్దపల్లి:**

గాయత్రి విద్యానికేతన్ హై స్కూల్‌లో నేడు జాతీయ రాజ్యాంగ దినోత్సవం నవంబర్ 26 సందర్భంగా న్యాయశాఖ అతిథుల సమక్షంలో ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్జిలు విద్యార్థులకు భారత రాజ్యాంగం ప్రాముఖ్యత, న్యాయవ్యవస్థ పాత్ర, పౌరుల హక్కులు%-%బాధ్యతలు గురించి




ప్రేరణాత్మక సందేశాలు అందించారు. జాతీయ రాజ్యాంగ దినోత్సవం,సందర్భంగా రాజ్యాంగ విలువలను ఆచరించాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథులుగా, జిల్లా జడ్జి.కుంచాల సునీత , ప్రిన్సిపల్ జిల్లా జడ్జి కుంచం స్వప్న రాణి , అదనపు జిల్లా జడ్జి . మరియుఎన్. శ్రీనివాస్ ,చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ , కె. శ్రీధర్ ,లోక్ అదాలత్ సభ్యులు , అలాగే న్యాయవాదులు ఝాన్సి , జె. హనుమాన్ సింగ్ , శరత్ , బర్ల రమేష్ , గాయత్రి విద్యానికేతన్ చైర్మన్ అలెంకి శ్రీనివాస్ , కరస్పాండెంట్ రజని దేవి , పాల్గొని అనంతరం

**వ్యాస రచన పోటీలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు:**

అమృత వర్షిణి %-% 9వ తరగతి,
ఆదిబా అంజుమ్ %-% 9వ తరగతి,
సాయి తనీష్ %-% 8వ తరగతి

విజేతలకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ్, వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల్లో అపశృతి

- కరెంటు షాక్‌తో 11 ఏళ్ల బాలిక మృతి

**టి మీడియా ,నవంబర్ 26, జగిత్యాల :**



కొడిమ్యాల మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో గత మూడు రోజులుగా బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి స్వామివారి ఊరేగింపు తీశారు. ఈ సందర్భంగా నృత్యాలు, కోలాటాల్లో ప్రజలు ఆనందంగా పాల్గొన్నారు. ఈ క్రమంలో కొడిమ్యాలకు చెందిన నాగరాజు %-% మమత దంపతుల కుమార్తె మధుశ్రీ (11) తోటి చిన్నారులతో కలిసి కోలాటం ఆడింది. ఆ సమయంలోనే విద్యుత్ వైర్లు తగలడంతో మధుశ్రీ అక్కడికక్కడే దుర్మరణం చెందింది. దీంతో కొడిమ్యాలలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## టేక్మాల్ ఎస్ఐగా అరవింద్ కుమార్ బాధ్యతలు

**టీ మీడియా, నవంబర్, 26 టేక్మాల్:**



టేక్మాల్ మండలంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై అరవింద్ కుమార్. ఇటీవల రామంపేటలో పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తుండగా ఉన్నతాధికారుల .ఆదేశానుసారం టేక్మాల్ మండల కేంద్రానికి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నిర్వహణకు చర్యలు చేపడతామని శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలందరూ తమకు సహకరించాలని కోరారు.

## ఎమ్మెల్యే మా పెద్దనాన్న

- మందుబాబుల వీరంగం

**టి మీడియా ,నవంబర్ 26, వరంగల్ :**



ఆర్టీసీ బస్సులో మందుబాబులు వీరంగం సృష్టించారు. మద్యం మత్తులో ఆర్టీసీ డ్రైవర్, కండకర్టపై దాడికి దిగారు. పైగా నర్సంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తమ పెద్దన్నా అంటూ రెచ్చిపోయారు. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్ నుంచి మహబూబాబాద్ వెళ్తున్న ఓ ఆర్టీసీ బస్సులో వరంగల్ వద్ద ఇద్దరు మందుబాబులు ఎక్కారు. నర్సంపేటకు టికెట్ తీసుకున్నారు. తీరా నర్సంపేట వచ్చాక వారిని దిగాలని కండక్టర్ చెప్పడంతో మందుబాబులు వినిపించుకోలేదు. బస్సును పక్కన ఆపి, మత్తులో ఉన్న వారిని దించేందుకు ఆర్టీసీ సిబ్బంది ప్రయత్నించారు. దీంతో వారు రెచ్చిపోయారు.నర్సంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మా పెద్దనాన్న, మమ్మల్నే లేపుతావా అంటూ ఆగ్రహంతో ఊగిపోయారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్, కండక్టర్‌పై యువకులు దాడికి దిగారు. దీంతో ప్రయాణికులు కలగజేసుకుని ఇద్దరు యువకులను పోలీసులకు అప్పగించారు. ఇదంతా బస్సులోనే ఉన్న కొందరు వీడియో తీసి సోషల్‌మీడియాలో పోస్టు చేశారు. ఈ వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.

# అద్దెకు బ్యాంకు ఖాతాలు

- పోలీసుల ఎంట్రీతో సీన్ రివర్స్

**టి మీడియా ,నవంబర్ 26, హైదరాబాద్ బ్యూరో :**

సామాన్యులకు మాయమాటలు చెప్పి మ్యూల్ అకౌంట్లను తెరచి సైబర్ మోసగాళ్లకు అందజేస్తున్న 8 మంది నిందితులను హైదరాబాద్? సైబర్‌క్రైమ్, ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. మరోవైపు పరారీలో ఉన్న ముగ్గురు అంతరాష్ట్ర నిందితుల కోసం విస్తృతంగా గాలిస్తున్నారు. ఈ మేరకు బషీర్‌బాగ్ సెంట్రల్ క్రైమ్ పోలీస్? స్టేషన్ ప్రాంగణంలో మంగళవారం సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద్‌బాబు మీడియాకు వివరాలను వెల్లడించారు.

**పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం**

బోడుప్పల్ ప్రాంతానికి చెందిన పూజారి జగదీశ్ అనే ఆటోడ్రైవర్‌కు 2023లో రాజస్థాన్ వాసి కన్నయ్య పరిచయయ్యాడు. బ్యాంకు అకౌంట్?ను తనకి ఇచ్చినట్లయితే ప్రతి నెల రూ.10-15వేలు సంపాదించుకునే మార్గాన్ని చూపుతానని ఆశచూపించాడు. ఈ క్రమంలోనే మరికొందరి బ్యాంకు అకౌంట్లను సమకూర్చినట్లయితే మరికొంత కమీషన్? ఇస్తానన్నాడు. దీంతో జగదీశ్ తన బంధువులు, మిత్రులకు కమీషన్ ప్రాతిపదికన 100కు పైగా అకౌంట్లను ప్రారంభించి అప్పగించాడు.ఆ విధంగా అకౌంట్లిచ్చిన మరికొందరు వేరే



ముఠాలను ఏర్పాటు చేసుకున్నారు. ఈ అక్రమాలకు జూబ్లీహిల్స్‌లోని కరూర్ వైశ్యాబ్యాంక్‌లో బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్‌గా విధులు నిర్వర్తించే బాలాజీనాయక్ సహకరిస్తూ వచ్చాడు. ఇటీవల సైబర్‌క్రైమ్ పోలీస్? స్టేషన్?లో నమోదైన కేసులో పోలీసులు దర్యాప్తును ప్రారంభించారు. బాధితులు సొమ్ము జమచేసిన బ్యాంకు అకౌంట్ల ఆధారంగా లింక్‌లు ఛేదించే క్రమంలో మ్యూల్‌ఖాతాల బండారం వెలుగులోకి వచ్చింది.

**8 మందిని అరెస్టు చేసిన సైబర్ క్రైం పోలీసులు**

రాజస్థాన్ ప్రాంతానికి చెందిన దళారులు కన్నయ్య, రమేశ్, పూనమ్ నగరంలో ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని మ్యూల్ ఖాతాలను సేకరిస్తున్నట్లుగా పోలీసులు గుర్తించారు. బ్యాంకు అకౌంట్లు సమకూర్చిన జగదీశ్, మణిదీప్, నిఖిల్, సునీల్ కుమార్, బాలు, ప్రవీణ్, పవన్, బాలాజీనాయక్‌లను అరెస్ట్ చేశారు. నిందితులు సమకూర్చిన 127 బ్యాంకు అకౌంట్లలో బాధితుల నుంచి కాజేసిన రూ.24,10,16,618 సొమ్ము జమచేసినట్టు పోలీసులు నిర్ధారించారు. దీంట్లో రూ.23,99,31,550 నగదును విత్‌డ్రా చేశారు. ప్రస్తుతం అకౌంట్లలోని రూ.16,31,155 నగదును అధికారులు ఫ్రీజ్ చేశారు.

**కమీషన్ పేరుతో పేదలకు ఎరవేస్తూ**

సైబర్ మోసగాళ్లు కమిషన్ పేరుతో పేదలకు ఎరవేస్తున్నారు. బోగస్ కంపెనీల పేర్లతో కరెంట్ అకౌంట్లను తెరుస్తున్నారు. సైబర్ నేరాల్లో కాజేసిన సొమ్మును ఆ ఖాతాల ద్వారా ట్రాన్స్?ఫర్ చేస్తున్నారు. గంటల్లోనే పలు బ్యాంకు ఖాతాలకు చిన్న మొత్తాల్లో పంపించి విదేశాల్లో నగదును విత్?డ్రా చేసుకుంటున్నారు. ఈ విధంగా సైబర్ దోపిడీల్లో మ్యూల్? ఖాతాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

**రెచ్చిపోతున్న సైబర్ నేరగాళ్లు**

సైబర్ మోసాలు ఎప్పుడు, ఎక్కడ జరిగే అవకాశముందో చెప్పడం కష్టమని పోలీసులు చెబుతున్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. సైబర్ మోసానికి గురైనవారు వెంటనే “గోల్డెన్ అవర్”లో అంటే మోసం జరిగి గంటలోపు 1930 లేదా డయల్ 100కి ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే, **www.cybercrime.gov.in** వెబ్‌సైట్ ద్వారా కూడా సైబర్ మోసాలపై ఫిర్యాదులు నమోదు చేసుకోవచ్చు. ఫిర్యాదు వేగంగా చేయకపోతే, నష్టం మరింత పెరిగే అవకాశం ఉందని, అప్రమత్తత లేకపోతే పరిస్థితులు గందరగోళంగా మారే అవకాశముందని పోలీసులు హెచ్చరించారు.

# కులాంతర వివాహానికి అందని డబ్బులు

- వేలాది దరఖాస్తులు పెండింగ్
- మున్నాళ్ల ముచ్చటగా మారియని విమర్శ

**టి మీడియా ,నవంబర్ 26, హైదరాబాద్ బ్యూరో:**

కులాంతర వివాహాలను ప్రోత్సహిస్తూ, సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలు తీసుకొస్తున్నాయి. అయితే ప్రస్తుతం ఇవి మున్నాళ్ల ముచ్చటగా మారిపోతున్నాయి. నిధుల కొరతతో ప్రభుత్వ ఖజానా ఖాళీగా ఉండటం, వేలాది దరఖాస్తులు పెండింగ్‌లో ఉండటం, ప్రజల్లో అవగాహన కొరవడటంతో అర్హులైన చాలా మంది ప్రయోజనం పొందలేకపోతున్నారు.

**ఎప్పుడు సాయం పొందుతారో తెలియని పరిస్థితి**

కులాంతర వివాహాలకు ప్రోత్సాహకంగా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారితో పెళ్లి చేసుకుంటే ప్రభుత్వం రూ.2.50 లక్షల వరకు ఆర్థికసాయం అందిస్తోంది. అయితే నిధుల లభ్యతలో లోపం కారణంగా అనేక జిల్లాల్లో దరఖాస్తులు పెండింగ్‌లో నిలిచిపోయాయి. వరంగల్? జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖాధికారి విక్రం కుమార్ వివరాల ప్రకారం, ఒక జిల్లాలోనే ప్రస్తుతం 86 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. నిధులు విడుదల అయితే వెంటనే చెల్లింపులు చేస్తామని అధికారులు చెబుతున్నా, లబ్ధిదారులు నిరీక్షణలో ఉండాల్సిందే. 2019 నుండి ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 92 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, తాజాగా 2024-2025 ఆర్థిక సంవత్సరంలో కేవలం రూ.15 లక్షలు మాత్రమే విడుదలయ్యాయి. వీటితో ఆరుగురు లబ్ధిదారుల పేర్లపై ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసి చెక్కులను అందజేశారు. మిగిలిన 86 మంది ఎప్పుడు సాయం పొందుతారో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితి రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ఒకేలా ఉంది.

**ప్రోత్సాహకానికి అర్హత ప్రమాణాలు**

కులాంతర వివాహం చేసుకున్న జంటల్లో తప్పనిసరిగా ఒకరు ఎస్సీ సామాజిక వర్గానికి చెందినవారు ఉండాలి. వివాహం 1955 వివాహ చట్టం కింద నమోదై ఉండాలి.

**ముఖ్య నిబంధనలు ..**

కుటుంబ వార్షిక ఆదాయం రూ.5 లక్షల లోపు ఉండాలి.



మొదటి పెళ్లి మాత్రమే అర్హత కలిగిస్తుంది. వివాహమైన ఏడాదిలోపు ఆన్‌లైన్ దరఖాస్తు చేయాలి. కుల, ఆదాయ ధ్రువపత్రాలు, ఆధార్, రేషన్ కార్డు, ఎస్?ఎస్?సీ మార్కుల మెమో, వయస్సు ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలి. దంపతుల 3 ఫొటోలు తప్పనిసరి. జిల్లా ఎస్సీ అభివృద్ధి కార్యాలయంలో పత్రాలు హాజరు చేయాలి. దరఖాస్తు అంగీకరించబడితే జంట సంయుక్త బ్యాంకు ఖాతాలో సాయం జమ చేస్తారు. ఈ మొత్తాన్ని మూడేళ్లు ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో ఉంచిన తర్వాతే ఉపసంహరించుకోవచ్చు.

**అవగాహనలో లోపం**

ప్రోత్సాహకానికి అర్హులైన అనేకమంది గ్రామాల్లో అవగాహన లేమితో దరఖాస్తులే చేసుకోవడం లేదు. కులాంతర వివాహం చేసుకున్నా, ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ప్రయోజనం పొందకుండా మిగిలిపోతున్నారు. గ్రామ స్థాయిలో విస్తృత అవగాహన శిబిరాలు, ప్రచార కార్యక్రమాలు చేపడితే మాత్రమే ఈ పథకాలు విజయవంతగా మారే అవకాశముంది.

**సామాజిక ప్రతిస్పందన సవాళ్లు**

కులాంతర వివాహాలంటేనే సమాజంలో ఇంకా ప్రతికూల పరిస్థితి నెలకొని ఉంది. గ్రామాల్లో, బంధువుల మధ్య సామాజిక ఒత్తిడులు తలెత్తి కొత్త జంటలకు మానసిక, ఆర్థిక సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం సాయం అందజేస్తున్నప్పటికీ అవగాహన లేకపోవడం, నిధుల కొరత వంటి కారణాలతో అసలు ప్రయోజనం వాస్తవ రూపం దాల్చడం లేదు. ప్రస్తుతం ఎస్సీలకు రూ.2.50 లక్షలు అందజేస్తుండగా బీసీ సామాజిక వర్గానికి కేవలం రూ.10 వేలే అందుతోంది. ఇది తక్కువగా ఉందని అనేక సంస్థలు సూచిస్తున్నాయి. బీసీలకూ సమాన స్థాయిలో సాయం ఇవ్వాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి.



## కృష్ణవేణి హై స్కూల్ లో స్వయం పరిపాలన దినోత్సవం

**టీ మీడియా, నవంబర్ 26 ,పెబ్బేరు:**

బుధవారంకృష్ణవేణి హై స్కూల్ లో నవంబర్ 14 బాలల దినోత్సవం పురస్కరించుకొని స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో 77 మంది విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా విద్యాశాఖలో వివిధ హోదాల్లో విద్యార్థులు బాధ్యతలు స్వీకరించి వారి విధులను నిర్వహించడం జరిగింది పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గా రక్షిత టెన్త్ క్లాస్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా శాన్వి టెన్త్ క్లాస్ హోం శాఖ మంత్రిగా వైష్ణవి విద్యాశాఖ మంత్రిగా శివాని డిస్టిక్ కలెక్టర్ గా మహదేవ్ మరియు జాయింట్ కలెక్టర్ గా గౌతమ్ గౌడ్ జిల్లా విద్యాధికారిగా జస్వంత్ మండల విద్యాధికారిగా తేజస్విని మిగతా విద్యార్థులు అంతా వివిధ సబ్జెక్టులను చాలా నైపుణ్యంతో అర్థవంతంగా విద్యార్థులకు బోధించి వారి యొక్క ప్రతిభను కనబరిచారు ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ విభాగంలో టీచింగ్లో బెస్ట్ టీచర్ గా ప్రణవి సిక్స్త్ క్లాస్ మరియు ఉషారాణి నైన్త్ క్లాస్ జూనియర్ విభాగంలో సాయి మని థర్డ్ క్లాస్ మరియు జయంత్ ఫిఫ్త్ క్లాస్ బహుమతులు పొందడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్ గౌడ్ కరస్పాండెంట్ ఎం రాఘవేందర్ గౌడ్ ఉపాధ్యాయులు రవి హరీష్ ప్రసాద్ రామకృష్ణ ఫారుక్ మాసూమ్ వెంకటేష్ గౌడ్ అనిల్ మానస ప్రవళిక మహాలక్ష్మి శశికళ పద్మ అనూష జ్యోతి సురేఖ నాహిత్ సరస్వతితదితర ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# అమరావతిలో మాక్ అసెంబ్లీ

• నాయకుల్లా అదరగొట్టిన విద్యార్థులు



**టి మీడియా ,నవంబర్ 26, అమరావతి:**

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమరావతిలోని అసెంబ్లీ ప్రాంగణంలో విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ఇందులో పాల్గొన్న విద్యార్థులు సభ జరుగుతున్నంతసేపు ప్రజాప్రతినిధుల్లా మారిపోయారు. సోషల్ మీడియా తదితర అంశాలపై ప్రసంగాలతో అదరగొట్టారు. అధికార, ప్రతిపక్ష నాయకుల్లా మారిపోయి మాటల తూటాలు పేల్చారు. నిజమైన అసెంబ్లీని తలపించేలా విద్యార్థులు వ్యవహరించడం హర్షణీయం.రాష్ట్ర అసెంబ్లీ సరికొత్త అధ్యాయనికి తెరలేపింది. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమరావతిలోని అసెంబ్లీ ప్రాంగణంలో ప్రత్యేకంగా వేసిన సెట్‌లో నేడు విద్యార్థుల మాక్ అసెంబ్లీ నిర్వహించారు. దీనికి ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, సహా పలువురు నేతలు హాజరయ్యారు. మాక్ అసెంబ్లీలో సీఎంగా మన్యం జిల్లాకు చెందిన ఎం. లీలా గౌతమ్, ప్రతిపక్ష నేతగా మన్యం జిల్లాకు చెందిన సౌమ్య, డిప్యూటీ సీఎంగా విశాఖ జిల్లాకు చెందిన కోడి యోగి, విద్యాశాఖ మంత్రిగా తిరుపతి జిల్లాకు చెందిన చిన్మయి, స్పీకర్‌గా కాకినాడ జిల్లాకు చెందిన స్వాతి వ్యవహరించారు. మాక్ అసెంబ్లీలో సామాజిక మాధ్యమాల నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ బిల్లులపై స్వల్పకాలిక చర్చ నిర్వహించారు.

**మాక్ అసెంబ్లీ ద్వారా విద్యార్థుల వాదోపవాదాలు**

ప్రశ్నోత్తరాల్లో 10 ప్రశ్నలను సభ్యులు లేవనెత్తారు. వీటికి మంత్రులు సమాధానం ఇచ్చారు. శూన్య గంటలో 10 ప్రశ్నలు లేవనెత్తారు. విద్యార్థుల ఆన్‌లైన్ భద్రత, సామాజిక మాధ్యమాల నియంత్రణ, విద్యార్థి పర్యావరణ పరిరక్షణ బిల్లులను ప్రవేశపెట్టి, వాటిపై స్వల్పకాలిక చర్చ నిర్వహించారు. ప్రతిపక్షం సభకు హాజరైతే అసెంబ్లీలో ఎంత అర్థవంతమైన చర్చ జరపవచ్చో విద్యార్థులు వివరించిన తీరు ఆకట్టుకుంది. సభా గౌరవాన్ని కాపాడుతూ ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తే ప్రజలకు ఎలాంటి మేలు జరుగుతుందో మాక్ అసెంబ్లీ ద్వారా విద్యార్థుల వాదోపవాదాలు ఆలోచింపచేశాయి. ప్రజా ప్రతినిధులుగా తాము ఏమాత్రం తీసుపోమంటూ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన మాక్ అసెంబ్లీ మన్ననలు పొందుతుంది.రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడితే తొలి శాసనసభ ఎలా జరుగుతుంది? ప్రొటెం స్పీకర్ నుంచి స్పీకర్ ఏ విధంగా బాధ్యతలు తీసుకుంటారు? ప్రశ్నోత్తరాల్లో అసలు ప్రశ్నలకు అనుబంధంగా సప్లిమెంటరీ ప్రశ్నలు సంధించే అవకాశాన్ని సభ్యులు ఏ విధంగా వినియోగించుకుంటారు? ఆస సమయంలో తమకు అవకాశం దక్కకపోతే శూన్యగంటను ఎలా వాడుకోవచ్చు? ఇలా అసెంబ్లీ వ్యవహారాలపై విద్యార్థులు నిర్వహించిన మాక్ అసెంబ్లీ అసలు ప్రజాప్రతినిధుల్నే ఔరా అనిపించిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమరావతిలోని అసెంబ్లీ ప్రాంగణంలో ప్రత్యేకంగా వేసిన సెట్‌లో విద్యార్థుల మాక్ అసెంబ్లీ అసలు శాసనసభ తీరుకు ఏమాత్రం తీసిపోనట్లుగా సాగింది.


**విద్యార్థులు ప్రవేశపెట్టిన బిల్లులు**

రాజకీయ విమర్శలు ఉండాలి కానీ అవి నిర్మాణాత్మకంగా సాగాలని విద్యార్థులు తమ ప్రదర్శన ద్వారా చాటారు. ప్రభుత్వ లోటుపాట్లు ఎత్తి చూపే సరైన వేదిక అసెంబ్లీ మాత్రమే అనే రీతిలో విద్యార్థులు ఒకరికొక్కరు పోటీపడినట్లుగా తమ తమ పాత్రలు నిర్వర్తించారు. ప్రతిపక్ష సభ్యులు స్పీకర్ పోడియం వరకూ వెళ్లి గొడవ చేయటం, మార్షల్స్ గొడవ చేసే సభ్యులను బలవంతంగా బయటకు తీసుకెళ్లటం వంటి దృశ్యాలు నవ్వులు పూయించాయి. విద్యార్థుల ఆన్‌లైన్ భద్రత, సామాజిక మాధ్యమాల నియంత్రణ, విద్యార్థి పర్యావరణ పరిరక్షణ బిల్లులను ప్రవేశపెట్టి, వాటిపై స్వల్పకాలిక చర్చ నిర్వహించారు.అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న తీరుపై విద్యార్థులకు అవగాహన కల్పించేలా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా 45 వేల పాఠశాలల్లో ప్రత్యక్ష ప్రసారం జరిగేలా విద్యాశాఖ ఏర్పాట్లు చేసింది. అసెంబ్లీలో బిల్లులు ప్రవేశపెట్టేటప్పుడు ఓటింగ్ జరిగిన శైలి, బిల్లుల ఆమోదం వంటి అన్ని ప్రక్రియలను విద్యార్థులు ఏమాత్రం తడబాటు లేకుండా సమర్థంగా నిర్వర్తించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి చంద్రబాబు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు లోకేష్, కేశవ్, అనిత, రామానాయుడు, డోలా వీరాంజనేయ స్వామి, సంధ్యారాణి, సవిత తదితరులు హాజరయ్యారు.

# యువత సమాజానికి ఆదర్శంగా ఉండాలి

• ఎస్సై అరవింద్ కుమార్

**టీ మీడియా, నవంబర్ 26, టేక్మాల్:**



యువత సమాజానికి ఆదర్శంగా ఉండాలని టేక్మాల్ ఎస్సై అరవింద్ కుమార్ అన్నారు. బుధవారం టేక్మాల్ లో నూతనంగా ప్రారంభించిన ఫిట్నెస్ సెంటర్ ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన యువతను ఉద్దేశించి మాట్లాడారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి అంటే ఫిట్నెస్ సెంటర్లకు వెళ్లాలని చెప్పారు. ఫిట్నెస్ సెంటర్ లో ఆరోగ్యానికి సంబంధించిన అనేక ఎక్సర్సైజులు చేయవచ్చు అన్నారు. ఈ ఎక్సర్సైజ్ ల వలన బాడీ స్టిక్ గాను, మనశ్శాంతిగా ఉంటుందన్నారు. డ్రగ్స్ మద్యానికి అలవాటు కాకుండా, జీవితంలో పైకి రావాలంటే జిమ్ సెంటర్లకు వెళ్లాలని సూచించారు. పోలీసు, ఆర్మీ, నేవి, వంటి ప్రతిష్టాత్మకమైనటువంటి ప్రభుత్వ కొలువుల్లో చేరేందుకు ఈ ఫిట్నెస్ సెంటర్లు బాగా ఉపయోగపడతాయి అన్నారు. యువత తన జీవితాలను చెడు మార్గాలకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. జిమ్ సెంటర్ ను ఏర్పాటు చేసి యువతకు ఆదర్శంగా నిలిచిన, బూర్ల నవీన్ ను ఆయన అభినందించారు. యువతను ఆదర్శవంతంగా తీర్చిదిండడం కోసం, నవీన్ ఈ మార్గాన్ని ఎంచుకోవడం యువత నవీన్ ను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు.

# బీసీలు అధికంగా ఉన్న చోట ఎస్సీ, ఎస్టీలకు

• పంచాయతీ రిజర్వేషన్లపై పిటిషన్లు

**టి మీడియా ,నవంబర్ 26, హైదరాబాద్ బ్యూరో:**



పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లను సవాలు చేస్తూ పిటిషన్లు దాఖలు చేశారు. రిజర్వేషన్లను సవాలు చేస్తూ పలువురు గ్రామస్థులు పిటిషన్లు వేశారు. బీసీ జనాభా ఆధారంగా రిజర్వేషన్లు కేటాయించలేదని పేర్కొన్నారు. వరంగల్ జిల్లా వెల్దండ తిమ్మనోనిపల్లి వార్డుల రిజర్వేషన్ల ఖరారుపై హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. తిమ్మనోనిపల్లిలోని వార్డులన్నింటిని ఎస్సీ, ఎస్టీలకే కేటాయించారన్న పిటిషనర్లు తిమ్మనోనిపల్లిలో ఎస్సీ, ఎస్టీల కంటే బీసీలు అధికంగా ఉన్నారని పేర్కొన్నారు. వరంగల్ జిల్లాలోని గ్రామాల్లో రిజర్వేషన్లను సవాలు చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. సంగారెడ్డి జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లు సరిగా పాటించలేదంటూ పిటిషన్ వేశారు. బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లపై విచారణను రేపటికి వాయిదా వేశారు.

**ఎన్నికల కోడ్ అమలుపై చర్చ**

గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అధికారులకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని దిశానిర్దేశం చేశారు. కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా ఉన్నతాధికారులతో ఎస్ఈసీ రాణి కుముదినీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బుధవారం ప్రారంభమయ్యే నామినేషన్ల ప్రక్రియతో పాటు భద్రత, పోలింగ్ నిర్వహణ ఏర్పాట్లపై ఎస్ఈసీ చర్చించారు. ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్పష్టం చేశారు. అదనపు డీజీ మహేష్ భగవత్, పంచాయతీ రాజ్ డైరెక్టర్ సృజన, తదితరులు పాల్గొన్నారు.

**292 వార్డులకు, 32 పంచాయతీలకు ఎన్నికల్లేవ్**

న్యాయస్థానాలు వివిధ కేసుల్లో జారీ చేసిన స్టే ఆర్డర్లతో 32 గ్రామపంచాయతీలు, 292 వార్డుల్లో ఎన్నికల నిర్వహణను రాష్ట్ర ఎన్నికల సంఘం నిలిపివేసింది. ములుగు జిల్లా మంగపేట మండలంలోని 25, కరీంనగర్ జిల్లా వి.సైదాపూర్ మండలంలోని 2, ఖమ్మం జిల్లా ఎన్కూరు మండలంలోని 4 గ్రామ పంచాయతీలను, పెనుబల్లి మండలంలోని ఒక గ్రామ పంచాయతీని ఎన్నికల నోటిఫికేషన్ నుంచి మినహాయించింది.తెలంగాణలో 2019 జనవరిలో పంచాయతీ ఎన్నికలను నిర్వహించారు. వాటికి 2024 సంవత్సరం జనవరిలో పదవీ కాలం పూర్తి అయింది. ఫిబ్రవరి నుంచి ప్రత్యేకాధికారులకు పాలనా బాధ్యతలు అప్పగించారు. బీసీలకు రిజర్వేషన్లను 42 % పెంపుదలతో సెప్టెంబరు 29న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. అక్టోబరు 9న తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులతో ఎన్నికలు నిలిచిపోయాయి. తదుపరి సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఎస్టీ, ఎస్సీ, బీసీలకు 50 % రిజర్వేషన్ల పరిమితి మేరకే ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి ఈ మేరకు ఎన్నికల సంఘానికి ఆదేశాలు ఇచ్చింది. దాంతో తెలంగాణ ఎన్నికల సంఘం ఎన్నికలకు సమాయత్తం అయింది.

**ఫిర్యాదుల స్వీకరణకు ఫోన్ నంబర్**

గ్రామ పంచాయతీల ఎన్నికలను పురస్కరించుకొని ఫిర్యాదులను, అర్జీలను స్వీకరించేందుకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసింది. గ్రీవెన్స్ మాడ్యూల్ పేరిట ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు చేయవచ్చని తెలిపింది. ఫిర్యాదుల స్వీకరణకు 92400 21456 ఫోన్ నంబర్ నిరంతరం పని చేస్తుందని వెల్లడించింది.

# కోనసీమలో డ్రెయిన్ల సమస్యకు పరిష్కారం

• డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**టి మీడియా ,నవంబర్ 26, అంబేద్కర్ కోనసీమ :**



సమస్య మూలాల నుంచి కేంద్రం సహకారం వరకు కృషి చేస్తానని డిప్యూటీ సీఎం పవన్? కల్యాణ్? స్పష్టం చేశారు. తాను కోనసీమ కొబ్బరి రైతుల గొంతుకనవుతానని అన్నారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో పర్యటించిన పవన్ కల్యాణ్ శంకరగుప్తం డ్రెయిన్ కారణంగా దెబ్బతిన్న కొబ్బరి తోటల రైతులతో ముఖాముఖి నిర్వహించారు. కేశనపల్లిలో కొబ్బరి రైతులతో మాట్లాడుతూ పవన్ కీలక వ్యాఖ్యలు చేశారు. రూ.22 కోట్ల నిధులు ఇచ్చి హడావుడి చేసి వెళ్లిపోయేందుకు తాను రాలేదని, సంక్రాంతి తర్వాత కోనసీమ అంతా డ్రెయిన్ల సమస్య పరిష్కారానికి కార్యాచరణ రూపొందిస్తామని హామీ ఇచ్చారు.గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం చేసిన తప్పులను కరెక్ట్ చేస్తున్నామని రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వాస్తవాలు తెలియజేస్తున్నామని పవన్ కల్యాణ్ అన్నారు. అబద్ధపు మాటలు చెబితే యువత నమ్మరని అన్నారు. ఈ సందర్భంగా అధికారులను పవన్ సున్నితంగా హెచ్చరించారు. శంకరగుప్తం డ్రెయిన్ సమస్యపై అధికారులకు నివేదిక చదివి వినిపించారు. కోనసీమ కొబ్బరి రైతుల సమస్యపై పూర్తి అవగాహన ఉండాలని ఇంకా శంకరగుప్తం డ్రెయిన్‌కు ఉన్న ఆక్రమణలపై అధికారులు ఎందుకు దృష్టి పెట్టలేదని అన్నారు. గతంలో ఇరిగేషన్ నిపుణుడు రోశయ్య కమిటీ ఇచ్చిన నివేదికను పక్కన పెట్టేశారని పవన్ కల్యాణ్ చెప్పారు.'రూ.22 కోట్ల నిధులు ఇచ్చి హడావిడి చేసి వెళ్లిపోయేందుకు నేను రాలేదు. సంక్రాంతి తర్వాత కోనసీమ అంతా డ్రెయిన్ల సమస్య పరిష్కారానికి కార్యాచరణ రూపొందిస్తాం. వరాలు ఇవ్వడానికి నేను ముఖ్యమంత్రి స్థానంలో లేను. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సీఎం చంద్రబాబుకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. గత ప్రభుత్వం చేసిన తప్పులను కరెక్ట్ చేస్తున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వాస్తవాలు తెలియజేస్తున్నా."- పవన్ కల్యాణ్, డిప్యూటీ సీఎం

**రూ.375 కోట్లతో 25 వేల మినీ గోకులాలు**

అనంతరం రాజోలు మండలం శివకోడులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. పల్లె పండుగ 2.0 పైలాన్ ఆవిష్కరించారు అనంతరం సభలో ప్రసంగించారు. ఎన్నికల్లో ఓడిపోయిన వైఎస్సార్సీపీ నాయకుల బూతులు, బుద్ధులు మారలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేరాలు చేసి తప్పించుకునే వారి పట్ల తాను గట్టిగా ఉంటానని హెచ్చరించారు. తన పార్టీ వారైనా నేరస్థులను బయటికి పంపించేందుకు ఎలాంటి దయ చూపనని పవన్ చెప్పారు. పల్లె పండుగ 2.0 ద్వారా రూ.6787 కోట్లతో 13,327 గ్రామపంచాయతీల్లో 52,382 అభివృద్ధి పనులు చేపడుతామని చెప్పారు.


**15 ఏళ్లు అండగా నిలవండి**

నేటి యువత దేశం కోసం పాటుపడాల్సిన అవసరం ఉందన్న పవన్, కోనసీమ కొబ్బరి చెట్టును పెద్దకొడుగ్గా భావించినట్టే కూటమి ప్రభుత్వానికి 15 ఏళ్లపాటు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో పెడుతున్న విమర్శలు పోస్టులు తాను పరిశీలిస్తున్నానని అన్నారు. వైఎస్సార్సీపీ హయాంలో సమస్యను ప్రస్తావించాలంటేనే భయపడే పరిస్థితి ఉండేదని కానీ కూటమి ప్రభుత్వంలో సమస్యలు స్వేచ్ఛగా చెప్పుకునే అవకాశం వచ్చిందని అన్నారు. కొబ్బరి తోటల రైతుల సమస్యలు విని వారి బాధ అర్థం చేసుకున్నానని తెలిపారు. గత ప్రభుత్వం మనకు అప్పులు మిగిల్చిందని వివరించారు. ఆవును గోమాతగా పూజిస్తాం. ఇన్నేళ్లలో గోకులాలు లేని పరిస్థితి ఉందని కానీ ఇప్పుడు రూ.375 కోట్లతో 25 వేల కొత్త మినీ గోకులాలు ఏర్పాటు చేస్తున్నామని పవన్ కల్యాణ్ తెలిపారు. సభ అనంతరం హెలికాప్టర్?లో పవన్ అమరావతికి బయలుదేరి వెళ్లారు.

# కానిస్టేబుల్ శిక్షణ ఇంకెప్పుడు

• సెప్టెంబరులోనే ప్రారంభిస్తామన్న హోం మంత్రి
• ఇప్పటికీ పట్టించుకోవడం లేదని ఆందోళన

**టి మీడియా ,నవంబర్ 26, అమరావతి :**




చదువుకుని ఉద్యోగం రాక కొందరూ ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు ఎగ్జామ్స్? రాసి ఫలితాలు విడుదలైన జాబ్? చేసేందుకు లేదు. ట్రైనింగ్ ఎప్పుడూ అంటే అదిగో సెప్టెంబరులో అన్నారు. ఇప్పుడు ఏమో కనీసం దాని గురించే పట్టించుకోవడం లేదు. రాష్ట్రంలో గత మూడున్నర నెలలు కిందట పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల ఫలితాలు, ఎంపిక జాబితా విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికీ శిక్షణ ప్రారంభించకపోవటంతో అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంపికైన అభ్యర్థుల అందరికీ సెప్టెంబరు నుంచి శిక్షణ ప్రారంభించి 9 నెలల్లో పూర్తి చేస్తామన్నారు. అలాగే పోస్టింగ్ ఇస్తామంటూ ఆగస్టు 1 ఫలితాల విడుదల సందర్భంగా హోంమంత్రి అనిత ప్రకటించారు. నవంబరు ముగుస్తున్నా ట్రైనింగ్?కు సంబంధించి ఏ విధమైన అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. ఇప్పటికే చాలా జాప్యం అవ్వడంతో చాలా మంది అభ్యర్థులు చిన్నాచితకా పనులకు వెళుతున్నారు.

**మరో నోటిఫికేషన్‌కు మూడేళ్ల పైనే**

రాష్ట్రంలో మొత్తం 6,100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి 2022 నవంబరులో నాటి వైఎస్సార్సీపీ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చింది. ప్రాథమిక రాత పరీక్ష నిర్వహించింది. చివరకు ఎంపిక ప్రక్రియలను నిలిపి వేసింది. అభ్యర్థులు ఎన్నిసార్లు విన్నవించుకున్నా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయపరమైన చిక్కులు అన్నింటినీ అధిగమించి. పరీక్షలు నిర్వహించి, ఉద్యోగాలకు ఎంపికైన వారి జాబితా సైతం ఖరారు చేసింది. 6,014 పోస్టులకు అభ్యర్థుల ఎంపిక పూర్తి అయింది. బీసీ–సీ, బీసీ–ఈ కేటగిరీల్లో అర్హులు రాకపోవటంతో ఆ 86 పోస్టులకు ఎంపిక చేయలేదు.

ఎంపికైన వారికి వెంటనే శిక్షణ ప్రారంభించాల్సి ఉండగా ఇప్పటివరకూ వివిధ కారణాలతో మొదలు కాలేదు. 7,500 మందికి ఏక కాలంలో శిక్షణ ఇచ్చే వనరులు రాష్ట్రంలో అందుబాటులో ఉన్నాయి. అయినా ట్రైనింగ్ మొదలు పెట్టకపోవడం గమనార్హం.నోటిఫికేషన్ జారీ చేసి మూడు ఏళ్లు పైనే అయింది. ఈ మూడు సంవత్సరాలు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చాం. ఎంతో ఓర్పుతో ఉన్నాం. శిక్షణలో జాప్యం వల్ల ఇబ్బందులు పడుతున్నాం' అని గుంటూరుకు చెందిన ఓ అభ్యర్థి వాపోయారు. ఉద్యోగానికి ఎంపికైనా సరే శిక్షణ మొదలు కాకపోవడం వల్ల కూలీ పనులకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందని శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఓ అభ్యర్థి చెప్పారు.

**సాంకేతిక కోర్సులు చేసిన వారే**

కానిస్టేబుల్ ఉద్యోగాలకు 6,014 మంది ఎంపికయ్యారు. వారిలో 810 మంది (13.46%) బీటెక్, ఎంటెక్, బీసీఏ వంటి సాంకేతిక కోర్సులు చేసిన పట్టభద్రులే ఉన్నారు. ఈ పోస్టులకు ఇంటర్మీడియట్ కనీస విద్యార్హత కావడంతో ఎంపికైన మొత్తం అభ్యర్థుల్లో 4,051 మంది (67.35%) డిగ్రీ, అంతకు మించి చదివిన వారే. ఎంబీఏ, ఎమ్మెస్సీ, ఎల్ఎల్‌బీ, ఎంఏ వంటి ఉన్నత విద్య అభ్యసించిన వారు కూడా అధికంగానే ఉన్నారు.

**డిసెంబరు రెండో వారంలో ప్రారంభిస్తాం**

'కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ ప్రారంభించటానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. డిసెంబరు రెండో వారంలో శిక్షణ ప్రారంభిస్తాం. అభ్యర్థులకు ఈ సమాచారాన్ని అందజేస్తాం. బి.సత్య ఏసుబాబు, డీఐజీ, శిక్షణ విభాగం.

# 41 మంది మావోయిస్టులు సరెండర్

## అందులో హిడ్మా అనుచరులు




జితేంద్ర కుమార్ యాదవ్, బీజాపూర్ జిల్లా ఎస్పీ

**టీ మీడియా, నవంబర్, 26, ఢిల్లీ బ్యూరో :**

ఛత్తీస్‌గఢ్‌లో పెద్దఎత్తున మావోయిస్టుల లొంగుబాట్లు కొనసాగుతున్నాయి. తాజాగా 12 మంది మహిళలు సహా మొత్తం 41 మంది మావోయిస్టులు బీజాపూర్ జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో 32 మంది నక్సల్స్‌పై కోటి 19లక్షల రూపాయల రివార్డు ఉంది. వీరిలో కొందరికి ఇటీవల మరణించిన మోస్ట్ వాటెండ్? మావోయిస్టు మాద్వి హిడ్మాతో సంబంధం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం అందిస్తున్న పునరావాస విధానం నచ్చటం వల్లే లొంగిపోయినట్లు మావోయిస్టులు చెప్పారని బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ వెల్లడించారు. లొంగిపోయిన 41 మంది మావోయిస్టుల్లో 39 మంది దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ, తెలంగాణ స్టేట్ కమిటీ, ధంతారీ–గరియాబంద్–నౌపాడ డివిజన్లకు చెందినవారు అని ఎస్పీ వివరించారు. లొంగిపోయిన మావోయిస్టులకు తక్షణ సాయంగా 50 వేల రూపాయల చెక్కులను అందించినట్లు చెప్పిన ఎస్పీ మిగతా మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలో కలవాలని కోరారుమావోయిస్టులు వారి హింసాత్మక సిద్ధాంతాలను వదిలిపెట్టి జనజీవన స్రవంతిలో కలవాలి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పుణ మార్గెమ్? విధానం వల్ల భద్రతో పాటు గౌరవం పెరుగుతుంది. లొంగిపోయిన 41 మంది మావోయిస్టుల్లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ, తెలంగాణ స్టేట్ కమిటీ, ధంతారీ–గరియాబంద్–నౌపాడ డివిజన్లకు చెందిన వారు ఉన్నారు. ఐదుగురు పీఎల్?జీఏ మొదటి బెటాలియన్ కమిటి సభ్యులు, ముగ్గురు ఏరియా కమిటీ సభ్యులు, నలుగురు మిలిటరీ ప్లాటూన్? కమాండర్లు, ఒకరు డిప్యూటీ కమాండర్, ?ఆరుగురు మిలిటరీ ప్లాటూన్ సభ్యులు, జనతా సర్కార్? అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు ఉన్నారు."

కాగా, మావోయిస్టులతో చర్చలు ఉండవని కేంద్ర హోంమంత్రి అమిత్?షా ఇప్పటికే స్పష్టం చేశారు. మావోయిస్టులు లొంగిపోవాలని, లేకుంటే 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని ఘాటుగా హెచ్చరించారు. దీనితో పోలీసులు మావోయిస్టుల ఏరివేత కొనసాగించారు. ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ సర్కార్ ఏర్పాడిన తర్వాత జనవరి 2024 నుంచి 2,100 మంది మావోయిస్టులు లొంగిపోగా, 1785మందిని అరెస్టు చేశారని తెలిపారు. 2025లో ఇప్పటివరకు 233 మంది మావోయిస్టులు హతమైనట్లు చెప్పారు. వీరిలో ఉన్నత స్థాయి కేంద్ర కమిటీ సభ్యులు, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ లీడర్లు ఉన్నారని సుందర్ రాజ్ పేర్కొన్నారు. కాగా 2013 నాటికి మన దేశంలోని వివిధ రాష్ట్రాల్లో మావోయిస్టు ప్రభావిత జిల్లాలు 126 ఉండేవి. కానీ 2025 మార్చి నాటికి ఈ సంఖ్య 18 జిల్లాలకు తగ్గిపోయింది. తాజాగా ఈ మావోయిస్టు ప్రభావిత జిల్లాల సంఖ్య 3కి పడిపోయిందని కేంద్ర హోంమంత్రిత్వశాఖ తెలిపింది.

# చింపిరి జుట్టు, పాతచొక్కా, చేతిలో కర్ర

• సూపరింటెండెంట్ రాత్రివేళ ఆకస్మిక తనిఖీలు

**టి మీడియా ,నవంబర్ 26, గుంటూరు :**



గుంటూరు జీజీహెచ్?లో ప్రముఖ నటుడు జగపతిబాబు నటించిన అధినేత చిత్రంలోని సీన్ రిపీట్ అయింది. వైద్యులు, సిబ్బంది రాత్రి వేళల్లో సరిగా పని చేస్తున్నారో లేదో తెలుసుకునేందుకు ఆసుపత్రి సూపరింటెండెంట్ యశస్వి రమణ మారువేషంలో వచ్చారు. మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో రోగి అవతారంలో ఆసుపత్రికి వచ్చి వివిధ విభాగాలను పరిశీలించారు.అధినేత చిత్రంలో ముఖ్యమంత్రి స్థాయి హోదాలో ఉన్నటువంటి జగపతిబాబు ఒక సాధారణ వ్యక్తిలా ఆసుపత్రికి వస్తారు. పురిటి నొప్పులతో తన భార్య ఇబ్బంది పడుతుందని తక్షణమే తన భార్యకు వైద్యసేవలను అందించి తల్లీబిడ్డల ప్రాణాలను కాపాడాల్సిందిగా వైద్యాధికారులతో మొర పెట్టుకుంటారు. కానీ వారు నిర్లక్ష్యం వహించి వైద్య సేవలకు నిరాకరిస్తారు.కొద్దిసేపు పాటు ఈ తంతు జరగ్గా అందరూ ఆశ్చర్యచకితులయ్యే సన్నివేశం అక్కడ నెలకొంటుంది. అప్పటి వరకూ పురిటి నొప్పులతో రోదిస్తున్న భార్య ఓ పోలీసు అధికారిగా, భర్త ముఖ్యమంత్రిగా, వారు జరిపిన సంభాషణల ఆధారంగా ఆసుపత్రి యాజమాన్యానికి తెలుస్తుంది. దాంతో సిబ్బందికి దిమ్మ తిరిగిపోతుంది.

**వేషం మార్చుకుని వైద్య సేవలకు వచ్చి**

సరిగ్గా అలాంటి సీన్?నే గుర్తు చేస్తూ గుంటూరు ఆసుపత్రి సూపరింటెండెంట్ యశస్వి రమణ ముఖానికి మాస్క్ పెట్టుకుని, లూజు చొక్కా వేసుకుని, లుంగీ కట్టుకుని వచ్చారు. కానీ సిబ్బంది ఎవరూ ఆయనను గుర్తించలేదు. ఇద్దరు సహాయకులను వెంట పెట్టుకుని వచ్చి తనకు వైద్యం చేయాలంటూ అక్కడి వైద్యులు, సిబ్బందిని అభ్యర్థించారు. చింపిరి జుట్టు చేతిలో కర్ర, పాతచొక్కా, మాసిన కండువాతో ఉన్న అతడిని చూసి వైద్యులు కొన్ని వైద్య పరీక్షలకు రిఫర్ చేశారు.అనంతరం ఆ వృద్ధుడు ఆసుపత్రిలోని కొన్ని విభాగాల వద్దకు వెళ్లారు. వరండాల్లో తిరుగుతున్న శునకాలు, ఐసీయూల వద్ద సిబ్బంది చెబుతున్న సమాధానాలను ప్రత్యక్షంగా విన్నారు. ఔషధశాల వద్ద పరిస్థితిని గమనించారు. గంటకు పైగా ఆసుపత్రిలో కలియదిరిగి అక్కడి వాతావరణాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో రాత్రివేళ ఆర్ఎంవోలు, వైద్యులు అందుబాటులో ఉండటం లేదని ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన మారువేషంలో తనిఖీలను చేపట్టారు. ఇందులో భాగంగా కొన్ని లోపాలను సైతం గుర్తించారు.

**గతంలోనూ**

గుంటూరులో జరిగిన ఈ ఆసక్తికర పరిణామం కంటే ముందుగానే అనంతపురం జిల్లాలోని గుంతపల్లి హాస్పిటల్?లో సైతం ఇటువంటి తరహా సన్నివేశమే చోటు చేసుకుంది. అప్పట్లో జిల్లా కలెక్టర్ వినోద్?కుమార్ సాధారణ వ్యక్తిలా మాస్క్ వేసుకుని, తన భుజంపై రుమాలుతో హాస్పటల్?కు వెళ్లి సేవలను పరోక్షంగా మారువేషంలో తనిఖీ చేశారు. అనంతరం అంబులెన్స్? సేవలు, వాటికుండే ఛార్జీలు, వైద్యసేవలపై వివరాలన్నింటినీ అడిగి తెలుసుకున్నారు. ఈ రెండు ఆసక్తికర సన్నివేశాల ద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల్లో సామాన్యులకు ఏ విధంగా సేవలందుతున్నాయనేది క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు ఉపయోగపడుతుంది. తద్వారా లోపాలు ఏమైనా ఉంటే సరిదిద్దుకునేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయి.

# ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు

• జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**టి మీడియా ,నవంబర్ 26, వనపర్తి, :**



జిల్లాలో సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినందున అన్ని మండలాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అధికారులు పకడ్బందీగా అమలుంచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి తో కలిసి ఎన్నికల నోడల్ అధికారులు, ఎంపీడీవోలు తహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి ఎన్నికల ప్రవర్తన నియమావళి, నామినేషన్ల ప్రక్రియపై దిశా నిర్దేశం చేశారు.నవంబర్, 27న ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, నామినేషన్లు వేసేందుకు చివరి తేదీ నవంబర్ 29న సాయంత్రం 5.00 గంటలకు ముగుస్తుందన్నారు. నవంబర్ 30న నామినేషన్ల పరిశీలన ఉంటుందని నామినేషన్లు తిరస్కరణకు గురైన వారు డిసెంబర్ 1న ఆర్డీఓ కార్యాలయము అప్పీల్ చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. అభ్యర్థిత్వం ఉపసంహరణ డిసెంబర్ 3న మధ్యాహ్నం 3.00 గంటల లోపు ఉంటుంది. మొదటి విడత ఎన్నికలు డిసెంబర్ 11న ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది.అభ్యర్థులు ప్రచారం నిర్వహించుకోవడానికి ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు అవకాశం ఉంటుందని, లౌడ్ స్పీకర్లు మాత్రం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. లౌడ్ స్పీకర్లు, ఇతర సభలు సమావేశాలకు అభ్యర్థులు తహసిల్దార్ నుండి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది

**4 చెక్ పోస్టులు: జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి**

జిల్లాలో 4 చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ఈరోజు నుంచే నిఘా పెట్టడం జరిగిందని, ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.ఎస్.టి బృందాల్లో అనుభవజ్ఞులైన పోలీస్ అధికారులను నియమించినట్లు జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి తెలిపారు. నామినేషన్ కేంద్రంలో వంద మీటర్ల లోపు ఎవరిని అనుమతించబడదని, నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థితో పాటు మరో ఇద్దరు మాత్రమే ఆర్.ఓ కార్యాలయంలో వెళ్లేందుకు అనుమతి ఉంటుందన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎన్. ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డి.పి.ఓ తరుణ్ చక్రవర్తి, అందరూ నోడల్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు

